

వేదాంగాలు

వ్యాకరణం

ఆంధ్ర సంస్కృత వ్యాకరణము




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120034032

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఆంధ్ర
సంస్కృత వ్యాకరణము
(ప్రథమ శిక్షాత్మకము.)

ఇది

ఆంధ్ర విద్యార్థుల సహాయార్థము

వి. ఆర్. కాలేజీ హైస్కూలులో సహోపాధ్యాయుండుగా నుండిన

వేదము. సూర్యనారాయణశాస్త్రిగారిచే

రచించినది.

మొదటికూర్పు.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

 [*Price Rs.* 1-4-0.

తొలిపలుకు.

బ్రహ్మశ్రీ వేదము సూర్యనారాయణశాస్త్రిగారు రచించిన ఆంధ్ర సంస్కృత వ్యాకరణమును పరిశీలించితిని. శ్రీ శాస్త్రులవారు తమ వార్ధకమును సయితము లెక్కింపక శ్రమఁజేసి ఈ గ్రంథమును నిర్దుష్టముగఁ బ్రకటించినందున ఆంధ్రదేశీయులకు స్వభాషలో సులభముగ సంస్కృతమున ప్రథమప్రవేశమున కనువగు పొత్తము లేని కొఱంత ప్రాయికముగఁ దీరినది. రాజభాషను ప్రధానముగ నభ్యసించు సంస్కృతము నుపభాషగ పఠింపఁగోరిన విద్యార్థులకు ముఖ్యముగ నియ్యది అత్యంతోపయుక్తము.

వేదసంస్కృతకళాశాల,
నెల్లూరు.
13—1—1913

గా. హనుమచ్ఛాస్త్రి,
అధ్యక్షుఁడు.

ప్రస్తావన.

సంస్కృతమునకు ఆంధ్రభాష పెద్దకొమారితవంటిది. తల్లి లక్షణములు మెండుగా పెద్దకొమారితయందగపడునట్లే ఆంధ్రమునందు సంస్కృతభాషయొక్క లక్షణము లెన్నియో కానవచ్చును.

అట్లయ్యును ఆంధ్రభాషలో ఇటీవల వెలువడిన రెండు మూఁడు గ్రంథములుతప్ప ఇప్పటికి బాలురకు సంస్కృత వ్యాకరణము బోధించు గ్రంథములు వేఱు కానరావు. గడచిన అఱువది డెబ్బదియేండ్లుగా పాఠశాలలయందు క్లిష్టమైన ఆంగ్లపరిభాషలో రచింపఁబడిన సంస్కృతవ్యాకరణములే పాఠ్యపుస్తకములుగా ఉన్నవి. ఇవి యాంగ్లము చక్కఁగాఁ జదివి యర్థముఁజేసికొనఁగల విద్యార్థులకుఁగూడ ఉపాధ్యాయ నిరపేక్షముగా బోధపడునవి కావు.

ఇందువలన వీనిని బోధించుటకు మూఁడుభాషలు (సంస్కృతము, ఆంగ్లము, ఆంధ్రము) సమానముగాఁ దెలిసిన పండితులు కావలసివచ్చినది. ఇట్టివారు దొరకుట దుర్లభమగుటంజేసి బాలురకు విషయము చక్కఁగా బోధగాక సంస్కృతము మిగుల కష్టమైన భాష యను భావముకలిగి కాలక్రమమున దానిని బొత్తిగా వదలుకొనుట సంభవించినది.

ఇదియే పాఠశాలలందు ఏతరగతిలోఁ గాని పదిపండ్రెండుగురు సంస్కృత విద్యార్థులకన్న నెక్కువమంది యెవరగపోవుటకుఁ గారణము. పాఠశాలాధికారు లిందలి కారణముఁ దెలిసి కొనక తటస్థులుగా నుండుటచే సంస్కృతవిద్య మరింత యథోగతికి వచ్చినది. మాతృభాషకుఁబట్టిన యీ దురవస్థను చిరకాలము చూడనొల్లక విద్యార్థుల విముఖతను కొంతవఱకైనఁ దొలఁగింపఁ దలంచి యీ గ్రంథరచనకు గడంగినాఁడను.

ఇందులకై ప్రసిద్ధములగు ప్రాచీనాధునిక సంస్కృత వ్యాకరణములఁ బెక్కింటిని శోధించి యందలి బోధనామార్గములనే యనుసరించి బాలురకుపయుక్త ముఖ్యాంశములను సమకూర్చి దీనిని రచించినాఁడను.

ఇట్టి యితర గ్రంథములలోఁ జెప్పఁబడిన విషయములకన్న దీనియందు ఎక్కువ విషయములు కానవచ్చును.

హైస్కూలు విద్యార్థులకుఁ గావలసిన యంశములకన్న నిందు ఎక్కువ యంశములు బోధింపఁబడియున్నవి.

అక్షరగుణితము దెలిసిన ప్రతిబాలుఁడును గూడ దీనిని పరాపేక్ష లేకయే చదివి యర్థముచేసికొనునట్లు తేట తెలుఁగులో సంధులు విడఁదీసి వ్రాయఁబడియున్నది. మఱియు గ్రంథములో వాడఁబడిన కఠినపదములకేమి, ఉదాహరణములకేమి అన్నిటికిని అర్థము చెప్పఁబడినది. బాలురు సులువుగా జ్ఞప్తియందుంచుకొనుటకు సంధిసూత్రములగు మూలసూత్రములు

కూడ వ్రాయఁబడినవి. ఇదిగాక అచ్చటచ్చట సంస్కృతమునకును ఆంగ్లాంధ్రములకును గల సాదృశ్యము తేటపఱుపఁబడుటయేగాక సంస్కృత పరిభాషకుఁ దుల్యమగు నాంగ్ల పరిభాషయును దెలుపఁబడినది. కావున, ఇది పిన్న విద్యార్థులకు వలయు సాయ మొసంగి భాషాభివృద్ధికై నాపడిన శ్రమను సార్థకముఁ జేయవలయునని సర్వేశ్వరునిఁ బ్రార్థించుచున్నాను.

ఈ గ్రంథ రచనలో సుప్రసిద్ధులును లోకోపకారధురీణులునగు నాధునిక వైయాకరణులవలన నేను పొందిన సాయమునకు వారికెల్లరకును నాభక్తిపూర్వక నమస్కృతు లర్పించుచున్నాను.

ఇట్లు,
విద్యార్థి శ్రేయోభిలాషి,
వేదము సూర్యనారాయణశాస్త్రి.

నెల్లూరు.
7—12—45.

విషయ సూచిక.

అధ్యాయము		పుట
	III 2-వ వికరణిలో చేరిన జ్ఞా, క్రీ ధాతువు లకు, ఉభయపదరూపములలో 'ల'కారముల యందు కలుగు భేదములు	140
౧౦.	సమాసములు (Compounds)	150
	I తత్పురుషము (Determinative Compounds)	151
	II కర్మధారయ సమాసము (Appositional Determinative Compounds)	152
	III ద్విగుసమాసము (Numeral Determinative Compounds) ...	155
	IV బహువ్రీహి సమాసము (Attriibutive Compounds) ...	156
	V అవ్యయీభావ సమాసము (Adverbial Compounds) ...	158
	VI ద్వంద్వసమాసము (Copulative Compounds)	159
	వృత్తులు ...	160

సంస్కృత వ్యాకరణము.

అధ్యాయము - ౧.

1. సంస్కృత భాష యనఁగా పూర్వకాలము ఈ దేశములో చదువుకొన్నవారు వాడుచుండిన పవిత్రమగు భాష.

సంజ్ఞలు - అక్షరములు.

2. ఈ భాషకు నలువది యొనిమిది అక్షరములు గలవు. ఇవి అచ్చులని, హల్లులని రెండు విధములు. వీనిలో అచ్చులు పదుమూఁడు, హల్లులు ముప్పది యైదు.

అచ్చులు (Vowels).

अ అ, **आ** ఆ, **इ** ఇ, **ई** ఈ, **उ** ఉ, **ऊ** ఊ, **ऋ** ఋ, **ॠ** ౠ, **ऌ** ఌ, **ए** ఏ, **ऐ** ఐ, **ओ** ఓ, **औ** ఔ అనునవి. ఇవి 'ప్రాణులు' అనఁగా వీనికి వేరు వర్ణములు (అక్షరములు) చేరకయే పూర్తిగా పలుకును. కావున ఇవి 'స్వరములు' అని చెప్పఁబడును. వీనిలో ए, ऐ, ओ, औ లు "సంయుక్తాచ్చులు" అనఁగా ఒక్కొక్కటి రెండేసి అచ్చులు చేరి యేర్పడినవి. తక్కిన వానివలె కేవలాచ్చులు కావు.

అచ్చులు 'హ్రస్వములు' (పొట్టివి) అని, 'దీర్ఘములు' (పొడుగువి) అని రెండువిధములు. अ, इ, उ, ऋ, ऌ అనునవి హ్రస్వములు. आ, ई, ऊ, ॠ, ए, ऐ, ओ, औ దీర్ఘములు.

హల్లులు (Consonants)

1. కంఠ్యములు क క్, ख ఖ్, ग గ్, घ ఘ్, ङ ఙ్, Gutturals.

2. తాలవ్యములు. च చ్, छ ఛ్, ज జ్, झ ఝ్, ञ ఞ్, Palatals.

3. మూర్ధన్యములు. ट ట్, ठ ఠ్, ड డ్, ढ ఢ్, ण ణ్, Linguals.

4. దంత్యములు. त త్, थ థ్, द ద్, ध ధ్, न న్, Dentals.

5. ఓష్ఠ్యములు. प ప్, फ ఫ్, ब బ్, भ భ్, म మ్, Labials.

వీనికి స్వతంత్రమైన ఉచ్చారణ అనఁగా పలుకుబడి లేదు. కాఁబట్టి వీనికి अ కారము చేర్చి 'क క, ख ఖ, च చ, छ ఛ' అని పలుకుదురు.

3. ఈ హల్లులలో మొదటి వరుసలో నుండువానికి ఉత్పత్తిస్థానము (పలుకునట్టి స్థానము) కంఠము గనుక ఇవి 'కంఠ్యములు' అనఁబడును. వీనినే 'క' వర్గమని చెప్పుదురు.

రెండవ వరుసలోనివానికి తాలువు అనఁగా లోపలి దవుడలు స్థానము—కావున వీనిని 'తాలవ్యములు' అని చెప్పుదురు. వీనికి 'చ' వర్గమని పేరు.

మూర్ధమున నాలుక తాకినచో 'మూర్ధము' అను తల స్థానము గనుక వీనికి 'మూర్ధన్యములు' అని పేరు. వీనిని 'ట' వర్గ మందురు.

నాల్గవ నాలుకతాకినప్పుడు పండ్లు (దంతములు) స్థానము. వీనిని 'దంత్యములు' అని 'త' వర్గమని చెప్పుదురు.

ఆఖరున నాలుకకాని ఓష్ఠద్వయము 'ఓష్ఠములు' అనగా పెదవులు. కావున వీనిని 'ఓష్ఠ్యములు' అని 'ప' వర్గమని అందురు.

4. 'క' కారము మొదలు 'మ' కారముతో అంతమగు వర్ణములు 'స్పర్శములు'.

य, र, ल, व, అను వర్ణములు స్పర్శ వర్ణములు అంతమగు వర్ణములగుటచే, "ఊష్మములు" (Sibilants) అనగా श, ष, स, ह లగుటకు మధ్య యుండుటచేత "అంతస్థములు" (Semi-Vowels) అను పేరును పొందినవి.

श, ष, स, ह లు ఊష్మములు. ఇవి శ్వాసతో కలసిన వర్ణములు. వీనిలో ह 'మహాప్రాణము' (Aspirate) అనబడును. మహాప్రాణమనగా బలముగు శ్వాసతో పలుకుట.

5. ఈ క్రింది వర్ణముల స్థానములను కూడ జ్ఞప్తి నుంచుకొనవలెను.

(1) अ, आ, ः (h) - కంఠ్యములు.

ః విసర్గ (h) - ఇది ఒక పదము చివర వచ్చినప్పుడు 'హ' కారమునకు గుర్తు. ఉ.—रामः (రామః)

(2) इ, ई, य, श—తాలవ్యములు.

(3) ऋ, ॠ, र, ष—మూర్ధన్యములు.

(4) ऌ, ॡ, ल, स—దంత్యములు.

ᳲप, ᳲफ "ఉపధ్మానీయము"-ఓష్ఠ్యములు- प, फ లకు ముందు వచ్చునట్టి అర్ధవిసర్గకు 'ఉపధ్మానీయము' అని పేరు. ఉ-ᳲप, ᳲफ.

ञ, म, ङ, ण, न లకు ముందు చెప్పిన ప్రత్యేకస్థానములు గాక నాసిక అనఁగా ముక్కు కూడ స్థానము. కాఁబట్టి వీనిని 'అను నాసికములు' (ముక్కుతో పలుకునవి) అందురు.

ए, ऐ లకు కంఠము తాలువులు, ओ, औ లకు కంఠము, ఓష్ఠములు, व అను వర్ణమునకు దన్తములు, ఓష్ఠములును, "జిహ్వా మూలీయము"నకు అనఁగా क, ख లకు ముందు వచ్చునట్టి అర్ధవిసర్గకు జిహ్వాయొక్క మూలము లేక నాలుకయొక్క మొదలు స్థానము. ఉ- ᳲक, ᳲख.

6. మొదటి అయిదు వర్గములలోని కడపటి మూఁడు వర్ణములును, అంతఃస్థములు, ह యును చేరి 'మృదువు'లు (Soft Consonants) అనఁబడును. తక్కినవి 'ఖరువు'లు (Hard Consonants) అనఁబడును.

7. म అనువర్ణమునకు గుఱుతుగా ఏదేని ఒక అక్షరము పైన ఉండునట్టి "బిందువు" లేక చుక్కకు 'అనుస్వారము' అని పేరు. అనుస్వారము కేవలము నాసిక (ముక్కు)తో పలుకు నట్టి వర్ణము. ఉ- अंशः (భాగము) అనుచోట अ కారము మీఁద నున్న చుక్క 'అనుస్వారము'.

18. కొన్నిచోట్ల य्, ल्, व् అనునవి అనునాసికము లగును. అప్పుడు వానిని यँ्, लँ्, वँ् అని అర్ధ చంద్రాకారపు గీతలో చుక్క పెట్టి వర్ణముపైన వ్రాయవలెను. దీనిని 'చంద్రబిందువు' అందురు.

అక్షరములను వ్రాయువిధము.

1. ఉత్తహల్లును వ్రాయునప్పుడు దానిక్రింద గీత పెట్టి వ్రాయవలెను. ఉ - क्.
2. హల్లుతో అచ్చులు చేరినపుడు क క, का కా, कि కి, की కీ, कु కు, कू కూ, कृ కృ, कॄ కౄ, कॢ కౢ, के కే, कै కై, को కో, कौ కౌ అని వ్రాయవలెను.

హల్లుతో आ, इ, ई మొదలగు అచ్చులు చేరినపుడు పైవిధముగా వ్రాయవలెను.

అ కారముతో చేర్చి సంయుక్తహల్లులను ఒకటిగా వ్రాయువిధము:—

क्क	క్క	क्म	క్మ	क्ष	క్ష	ग्न	గ్న
क्ख	క్ఖ	क्य	క్య	क्ष्ण	క్ష్ణ	ग्र	గ్ర
क्च	క్చ	क्र	క్ర	क्ष्म	క్ష్మ	ग्र्य	గ్ర్య
क्त	క్త	र्क	ర్క	क्ष्य	క్ష్య	ग्ल	గ్ల
क्त्य	క్త్య	क्ल	క్ల	क्ष्व	క్ష్వ	ग्व	గ్వ
क्त्व	క్త్వ	क्व	క్వ	ख्य	ఖ్య	घ्न	ఘ్న
क्न	క్న	क्व्य	క్వ్య	ग्घ	గ్ఘ	घ्य	ఘ్య

र्घ्य	ర్ఘ్య	ण्म	ణ్మ	द्द	ద్ద	प्ल	ప్ల
घ्र	ఘ్ర	ण्य	ణ్య	द्ध	ద్ధ	प्स	ప్స
घ्व	ఘ్వ	ण्व	ణ్వ	द्भ	ద్భ	ब्ज	బ్జ
ङ्क	ఙ్క	त्त	త్త	द्म	ద్మ	ब्द	బ్ద
ङ्क्त	ఙ్క్త	त्त्र	త్త్ర	द्य	ద్య	ब्ध	బ్ధ
च्च	చ్చ	त्थ	త్థ	र्द्य	ర్ద్య	ब्य	బ్య
च्छ	చ్ఛ	त्म्य	త్మ్య	द्र	ద్ర	ब्र	బ్ర
च्छ्र	చ్ఛ్ర	त्र्य	త్ర్య	द्र्य	ద్ర్య	भ्य	భ్య
च्छ्व	చ్ఛ్వ	थ्य	థ్య	द्व	ద్వ	भ्र	భ్ర
च्म	చ్మ	र्थ्य	ర్థ్య	ध्न	ధ్న	म्म	మ్మ
च्य	చ్య	त्न	త్న	ध्म	ధ్మ	म्य	మ్య
र्च्य	ర్చ్య	त्प	త్ప	ध्य	ధ్య	र्म्य	ర్మ్య
ज्ज	జ్జ	त्प्र	త్ప్ర	ध्र	ధ్ర	म्र	మ్ర
ज्र	జ్ర	त्फ	త్ఫ	ध्व	ధ్వ	म्ल	మ్ల
ज्व	జ్వ	त्म	త్మ	न्न	న్న	र्ण्य	ర్ణ్య
ट्ट	ట్ట	त्य	త్య	न्म	న్మ	र्ध्व	ర్ధ్వ
ट्य	ట్య	त्र	త్ర	न्य	న్య	ल्क	ల్క
ठ्य	ఠ్య	त्व	త్వ	न्व	న్వ	ल्प	ల్ప
ड्य	డ్య	त्स	త్స	प्त	ప్త	ल्म	ల్మ
ढ्य	ఢ్య	त्स्न	త్స్న	प्न	ప్న	ल्य	ల్య
र्ढ्य	ర్ఢ్య	त्स्य	త్స్య	प्य	ప్య	ल्ल	ల్ల
ण्ण	ణ్ణ	द्ग	ద్గ	प्र	ప్ర	ल्व	ల్వ

व्य	వ్య	ष्क	ష్క	ष्म	ష్మ	स्र	స్ర
र्व्य	ర్వ్య	ष्क्र	ష్క్ర	ष्य	ష్య	ह्ण	హ్ణ
व्र	వ్ర	ष्ट	ష్ట	र्ष्य	ర్ష్య	ह्न	హ్న
श्च	శ్చ	ष्ट्य	ష్ట్య	ष्व	ష్వ	ह्म	హ్మ
श्न	శ్న	ष्ट्र	ష్ట్ర	स्क	స్క	ह्य	హ్య
श्म	శ్మ	ष्ट्व	ష్ట్వ	स्ख	స్ఖ	(ह्यि	హ్యి)
श्य	శ్య	ष्ठ	ష్ఠ	स्त	స్త	ह्र	హ్ర
र्श्य	ర్శ్య	ष्ठ्य	ష్ఠ్య	स्थ	స్థ	ह्ल	హ్ల
श्र	శ్ర	ष्ण	ష్ణ	स्न	స్న	ह्व	హ్వ
श्र्य	శ్ర్య	र्ष्ण	ర్ష్ణ	स्फ	స్ఫ		
श्ल	శ్ల	ष्प	ష్ప	स्म	స్మ		
श्व	శ్వ	ष्प्र	ష్ప్ర	स्य	స్య		

వీనితో अ, आ, इ, ई మొదలగు అచ్చులు కలిసినప్పుడు का, कि, की మొదలగు వానివలెనే వ్రాయవలెను.

ఉ.—स्रा స్రా, क्ति క్తి, न्त्री న్త్రీ, क्तु క్తు, ग्यो గ్యో, क्रौ క్రౌ, न्त्रू న్త్రూ, श्र्यो శ్ర్యో ము.

అధ్యాయము. ౨.

మాహేశ్వరసూత్రములు.

అక్షరములనన్నింటిని తెలిసికొనుటకు సూత్రములు.

ఇవి యేవనఁగా - अइउण्, ऋऌक्, एओङ्, ऐऔच्, हयवरट्, लण्, ञमङणनम्, झभञ्, घढधष्, जबगडदश्, खफछठथचटतव्, कपय्, शषसर्, हल्.

వీనివలన 'ప్రత్యాహారములు' అనఁగా కావలసిన అక్షరములను ఒకటిగా చేర్చి సంగ్రహముగా చెప్పునట్టి పద్ధతి ఏర్పడినది. అది ఎట్లనఁగా— अइउण् అను సూత్రములో మొదటనుండు अ అనువర్ణమును చివరనుండు ण् అను వర్ణమును చేర్చిన अण् అను ప్రత్యాహారమేర్పడును. ఇది మొదటి अ అను అచ్చునకును इ उ అను అచ్చులకును గుర్తు. ఇందు తుదనుండు ण् అను వర్ణము अ, इ, उ అను వానిని ఒకటిగా చేర్చి చెప్పుటకు ఆధారమేగాని వానితో చేరదు. అనఁగా ప్రత్యాహారములలో తుదివర్ణమును వదలివేయవలెను. ఇట్లే अक् అనునది अ इ उ ऋ ऌ అను వానికి గుర్తు. अच् అనునది अ మొదలు च् వరకు నుండు వర్ణములను, हल् అనునది ह మొదలు ल् వరకు నుండు వర్ణములను తెలుపును. ఇదియే 'అచ్చులు' 'హల్లులు' అను పేళ్లకు కారణము (మా. సూ. णादयोऽणाद्यर्थाः)

అధ్యాయము. 3.

సన్ధి ప్రకరణము.

'సన్ధి' యనఁగా ఒకటిగా చేయుట. సంస్కృతభాషలో ఎదురెదురుగానుండు రెండువర్ణములను వేర్వేఱుగా పలుకుట కష్టమైనపుడు ఆ రెంటిని గాని ఒకదానిని గాని తీసి వైచి మఱియొక వర్ణమును గాని రెండువర్ణములను గాని పలుకుట కలదు. ఈయేర్పాటును సన్ధి యని పేరు.

I. అచ్సన్ధి (అచ్చులను ఒకటిగా చేయుట.)

సవర్ణమనఁగా తనజాతిలో చేరిన వర్ణము. రెండువర్ణములకు పలుకునట్టి స్థానము ఒకటే అయినయెడల ఆ రెండును 'సవర్ణము' లని చెప్పఁబడును. ఉదా - अ, आ లను अ గాని आ గాని సవర్ణములు. इ, ई లను इ గాని ई గాని సవర్ణములు. అంతే గాని अ, आ లను इ, ई లు సవర్ణములు కావు.

1. హ్రస్వదీర్ఘములైన अ इ उ ऋ ऌ (अक्) లను సవర్ణముపరమైనపుడు "పూర్వపరములను బదులుగా" అనఁగా మొదటి దానికిని రెండవ దానికిని బదులుగా మొదటి అచ్చు దీర్ఘమైవచ్చును. (अकः सवर्णे दीर्घः)

ఉ.—मम+अन्नम् = ममान्नम् (నా అన్నము) ఇచట म् అను హల్లుతో अ అను అచ్చు చేరుటచేత म అయినది కావున. अ కారమునకు अ కారము పరమయినది.

तव+आशा = तवाशा (నీ ఆశ) ఇచ్చట अ కారమునకు आ కారము పరమయినది.

धरा+अधिपः = धराधिपः (భూమి నేలువాఁడు)
कथा+आरम्भः = कथारम्भः (కథయొక్క ఆరంభము).
कवि+ईशः = कवीशः (కవులలో శ్రేష్ఠుఁడు)
गुणी+इह = गुणीह (గుణవంతుఁడు ఈలోకమున)
वाणी+ईशः = वाणीशः (సరస్వతికి ఈశుఁడు లేక బ్రహ్మ)
वदति+इति = वदतीति (చెప్పును అని)
गुरु+उष्णम् = गुरूष्णम् (హెచ్చు వేడిమి)
साधु+उक्तम् = साधूक्तम् (బాగుగా చెప్పఁబడినది)
चमू+उत्साहः = चमूत्साहः (సేనయొక్క ఉత్సాహము)
वधू+ऊरुः = वधूरुः (స్త్రీయొక్క తొడ)
पितृ+ऋणम् = पितॄणम् (తండ్రికి అప్పు)
कर्तृ+ऌकारः = कर्तॄकारः (కర్తయొక్క ౡకారము)
कर्तॄकारः - ఇట ऋ, ऌ వర్ణములు సవర్ణములు.

2. अ, आ లకు హ్రస్వదీర్ఘములగు इ उ ऋ ऌ లు పరమైనపుడు పూర్వములకు బదులు రెండవవాని గుణము వరుసగా ఏకాదేశమగును (ఒకటే వచ్చును). (आद्गुणः)

इ, ई లకు గుణము ए
उ, ऊ లకు ,, ओ
ऋ, ॠ లకు ,, अर्
ऌ కు ,, अल्

ఉదా:—गच्छ+इति = गच्छेति (పొమ్ము అని)

रमा+इयम् = रमेयम् (లక్ష్మి ఈమె)

तव+ईशः = तवेशः (నీ ప్రభువు)

आत्मा+ईप्सितम् = आत्मेप्सितम् (తన చేత కోరం బడినది)

मम+उन्नतिः = ममोन्नतिः (నా గొప్ప)

रम्भा+उवाच = रम्भोवाच (రంభ చెప్పెను)

तव+ऊहा = तवोहा (నీ ఊహా)

स्थिरा+ऊर्ध्वम् = स्थिरोर्ध्वम् (భూమిని స్పృశన)

घन+ऋद्धिः = घनर्द्धिः (గొప్ప సమృద్ధి)

पर+ऌकारः = परल्कारः (పరస్థమైన ఌకారము)

अक् (ए, ऐ, ओ, औ లు తప్ప తక్కిన అచ్చులు)

(హ్రస్వ ऋ కారము పరమైనపుడు సన్ధి వైకల్పికము-సన్ధి రానపుడు వానికి హ్రస్వమువచ్చును - హ్రస్వము రానపుడు సన్ధివచ్చును.

ఉదా:—ब्रह्मा+ऋषिः = ब्रह्मऋषिः లేక ब्रह्मर्षिः—(ऋत्यकः)

4. अ, आ లకు ए, ऐ లు పరమయినపుడు పూర్వపరములకు బదులుగా ऐ అను వృద్ధి అక్షరమును, ओ, औ లు పరమైనపుడు औ అనువృద్ధి అక్షరమును ఏకాదేశమగును. (वृद्धिरादैच्)

अ आ లకు వృద్ధి అక్షరము आ
इ ई ए ऐ లకు ,, ,, ऐ
उ ऊ ओ औ లకు ,, ,, औ
ऋ ॠ లకు ,, ,, आर्
ऌ కు ,, ,, आल्

ఉదా:—मम+एव = ममैव (నాకే)

रमा+एति = रमैति (లక్ష్మివచ్చును)

तस्य+ऐश्वर्यम् = तस्यैश्वर्यम् (వానియొక్క ఐశ్వర్యము)

सुत्रामा+ऐरावतः = सुत्रामैरावतः (ఇంద్రునిఐరావతము)

वन+ओषधिः = वनौषधिः (అడవిమూలిక)

शूर+औत्सुक्यम् = शूरौत्सुक्यम् (శూరునియొక్క ఉత్సాహము)

दुर्गा+ओष्ठः = दुर्गौष्ठः (పార్వతియొక్క పెదవి)

कुटिला+औद्धत्यम्=कुटिलौद्धत्यम् (దుష్టురాలిదార్జన్యము)

5. పదాన్తమందుండు హ్రస్వదీర్ఘములైన इ, उ, ऋ ऌ (इक्) లకు మఱియొకపదము మొదటనుండు అసవర్ణముపరమయినయెడల వానికి మారుగా य्, व्, र्, ल् లు వరుసగా వచ్చును. (इकोयणचि)

ఎట్లనఁగా—

इ, ई లకు ... य्
उ, ऊ లకు ... व्
ऋ కు ... र्
ऌ కు ... ल्

ఉదా:—इति+अवदत् = इत्यवदत् (అని చెప్పెను)

इति+आज्ञा = इत्याज्ञा (అని ఉత్తరువు)

వీనిలో इ కారమునకు अ आ లు అసవర్ణములు కావున य् వచ్చినది

मधु+आनयति = मध्वानयति (తేనె తెచ్చుచున్నాఁడు)

धातृ+अंशः = धात्रंशः (బ్రహ్మయొక్క అంశము)

ऌ+आकृतिः = लाकृतिः ('ఌ' యొక్క ఆకారము)

వీనిలో उ, ऋ, ऌ లకు పరమయినవి అసవర్ణములు గావున వానికి మారుగా व्, र्, ल् లు వచ్చినవి.

इति+एवम् = इत्येवम् (అని ఇట్లు)

गुणी+एषः = गुण्येषः (గుణవంతుఁడు వీఁడు)

धनी+ऐच्छत् = धन्यैच्छत् (ధనవంతుఁడు కోరెను)

వీనిలో इ ई లకు ए ऐ లు అసవర్ణములు. కావున వానికి य् వచ్చినది.

ओ, औ లు పరమైనపుడును ఇట్లె य् వచ్చును.

ఉదా:—दधि+ओदनम् = दध्योदनम् (పెరుఁగన్నము)

वृद्धि+औषधम् = वृद्ध्यौषधम् (వృద్ధికి మందు)

6. పదాన్తమందుండు ए, ओ లకు अ వర్ణము పరమైన యెడల పరమైన अ వర్ణమునకు లోపము కల్గును. అనఁగా అది పలుకఁబడదు. దాని స్థానములో ऽ అనుగుర్తు పెట్టఁబడును. దీనికి 'అవగ్రహ' మని పేరు. (एङः पदान्तादति)

ఉదా:—ते+अम्बा = तेऽम्बा (నీతల్లి)

शम्भो+अव = शम्भोऽव (ఓశివుఁడా కాపాడుము)

7. ए, ओ ऐ, औ (एच्) లకు అచ్చు పరమయినపుడు వానికి క్రమముగా अय्, अव्, आय्, आव् లు వచ్చును. పరమైన అచ్చుమాత్రము అట్లే ఉండును. వీనిలోని य्, व् లు పదాన్తమందుండెనేని వానికి సన్ధి వైకల్పికము, అనఁగా సన్ధి చేసిన చేయవచ్చును. లేదా వదలివేయవచ్చును. ఇట్లు వదలి వేయుటవలన వాని కెదురగు అచ్చులకు సన్ధి రాదు.

(एचोयवायावः, लोपः शाकल्यस्य)

ఉదా:—ते+इच्छन्ति = तयिच्छन्ति లేక तइच्छन्ति (వారుకోరుచున్నారు)

गुरो+एहि = गुरवेहि లేక गुरएहि (గురువా, రమ్ము)

कस्मै+अयच्छत् = कस्माययच्छत् లేక कस्मा अयच्छत् (ఎవని కిచ్చెను?)

तौ+आगतौ = तावागतौ లేక ताआगतौ (వారిద్దఱు వచ్చినారు)

8. ఉపసర్గ (Preposition) చివరనుండు अ, आ లకు ఏదేని ధాతువు (క్రియయొక్క తొలిరూపము) మొదటనుండు ऋ కారము పరమైనచో వృద్ధి ఏకాదేశ మగును.

(उपसर्गादृति धातौ)

ఉదా:—प्र + ऋच्छति = प्रार्च्छति (వాఁడు వడిగా పోవుచున్నాఁడు.)

9. ఉపసర్గ (Preposition) చివరనుండు अ, आ లకు ధాతువు (Verbal root) మొదటనుండు ए, ओ లు పరమైన యెడల పూర్వపరములకు బదులు ए, ओ లే ఏకాదేశ మగును. కాని ఈ अ, आ లు इ=పోవు एध् = పెరుఁగు అనుధాతువుల యొక్క రూపములకు మొదటనుండు ए తో చేరినపుడు ए కు బదులు ऐ వచ్చును. (एङि पररूपम् ; एत्येधत्यूठ्सु)

ఉదా:—प्र+एजते = प्रेजते (వాఁడు వణకుచున్నాఁడు)

परा+ओहति = परोहति (అమితముగా స్తుతి చేయుచున్నాఁడు)

अव+एति = अवैति (తెలిసికొనును)

परा+एधते=पैरधत (విరుద్ధముగా వృద్ధియగుచున్నాఁడు)

10. ధాతువుయొక్క అర్థమును మార్చుటకు దానికి ముందు ఉంచఁబడు प्र, उप, अव, अनु మొదలగువానికి 'ఉపసర్గ' లని పేరు. (उपसर्गाः क्रियायोगे)

11. ई, ऊ, ए లు ఒక నామవాచకముయొక్కగాని క్రియారూపముయొక్కగాని ద్వివచనమునకు చివర నున్న యెడల వానికి అచ్చుపరమైనను సన్ధి రాదు. అప్పుడు వానిని 'ప్రగృహ్యము' లందురు. (ईदूदेद्विवचनं प्रगृह्यम्)

ఉదా:—हरी+इमौ = हरी इमौ (ఈ ఇద్దఱు హరులు)

शम्भू+एतौ = शम्भू एतौ (ఈ ఇద్దఱు శంభువులు)

रमे+इमे = रेम इमे (ఈ ఇద్దఱు లక్ష్ములు)

भजेते+अमू = भजेते अमू (వీరిద్దఱు అనుభవించుచున్నారు)

याचेते+इदम् = याचेते इदम् (ఇద్దఱు దీనిని యాచించుచున్నారు)

युध्येते+उभौ = युध्येते उभौ (వారిద్దఱు యుద్ధము చేయుచున్నారు)

अमू (వీరిద్దఱు), अमी (వీరందఱు) అను సర్వనామములయందలి ई, ऊ లకుకూడ అచ్చుపరమైనను సన్ధి రాదు.

ఉదా:—अमी+ईशाः = अमी ईशाः (వీరు ప్రభువులు)

अमू + आसाते = अमू आसाते (వీరిద్దఱు ఉన్నారు)

12. ఒక్కటే అచ్చుగానుండు 'నిపాతము' (Interjection) ను, అంతమందు ओ ఉండు నిపాతమును ప్రగృహ్యములు - అనఁగా సన్ధిలో మాఱవు.

(निपातएकाजनाङ् ; ओत्)

ఉదా:—इ+इन्द्र = इइन्द्र (ఓ ఇంద్రుఁడా!)

उ+उमेश = उउमेश (ఓ ఈశ్వరుఁడా!)

अहो+ईशाः = अहोईशाः (ఓహో, ప్రభువులారా!)

II. హల్‌సన్ధి (హల్లులయొక్క సన్ధి)

1. 'स' కార 'त' వర్గములు 'श' కార 'च' వర్గములతో చేరినయెడల వానికి బదులు 'श' కార 'च' వర్గములు వచ్చును. ఎట్లనఁగా 'स' కారమునకు బదులు 'श'

కారము त, थ, द, ध, न లకు బదులు च, छ, ज, झ, ञ లును వచ్చును. (स्तोःश्चुनाश्चुः)

ఉదా:—कृष्णस्+शेते = कृष्णश्शेते (కృష్ణుఁడు నిద్రించు చున్నాఁడు)

रामस्+चिनोति = रामश्चिनोति (రాముఁడు ప్రోగుచేయు చున్నాఁడు)

सत्+चरित्रम् = सच्चरित्रम् (మంచినడత)

शार्ङ्गिन्+जय = शार्ङ्गिञ्जय (ఓ విష్ణువా! జయింపుము)

2. 'स' కార 'त' వర్గములు 'ष' కార 'ट' వర్గములతో చేరినయెడల వానికి బదులు 'ष' కార 'ट' వర్గములు వచ్చును. ఎట్లనఁగా—स కారమునకు బదులు ष కారమును, त, थ, द, ध, न లకు బదులు ट, ठ, ड, ढ, ण లును వచ్చును. (स्तोःष्टुना ष्टुः)

ఉదా:—पुत्रस्+षष्ठः = पुत्रष्षष्ठः (ఆఱవకొడుకు)

मित्रस्+टीकते = मित्रष्टीकते (మిత్రుఁడు ఉన్నాఁడు)

पेष्+ता = पेष्टा (పిసుకరి)

तत्+टीका = तट्टीका (దానికి టీక)

चक्रिन्+ढौकसे = चक्रिण्ढौकसे (ఓ విష్ణువా! నీవు పోవు చున్నావు)

3. హ్రస్వాచ్చునకు పరమైన 'छ' కారమునకు ద్విత్వము నిత్యముగా వచ్చును, అనఁగా దానికి ద్విత్వము, తప్పక వచ్చును. (छे च ह्रस्वस्य छेतुक्)

ఉదా:—शिव+छाया = शिवच्छाया (శివునియొక్క నీడ)

4. పదాన్తమందు దీర్ఘమగు అచ్చునకు छ కారము పరమైనయెడల దానికి च्छ కారము వైకల్పికముగ వచ్చును.

(पदान्ताद्वा)

ఉదా:—लक्ष्मी+छाया = लक्ष्मीच्छाया లేక लक्ष्मी छाया (లక్ష్మి యొక్క నీడ)

5. छ కారమునకు ముందు आ, मा అను ఉపసర్గలు ఉన్నపుడుకూడ దానికి ద్విత్వము నిత్యముగ వచ్చును.

(आङ्माङो श्च)

ఉదా:—आ + छादितः = आच्छादितः (కప్పఁబడినవాఁడు లేక కప్పఁబడినది)

मा+छेदय = माच्छेदय (నఱుకవలదు)

6. ఒకపదము చివరనుండు ఏ హల్లుకుగాని (అంతఃస్థములకును అనునాసికములకును తప్ప) 'హాశ్శు' (Soft Consonant) గాని, అచ్చుగాని పరమయినయెడల దానివర్గములోని మూఁడవ అక్షరము దానికిబదులుగా వచ్చును.

(झलां जशोऽन्ते)

ఉదా:—तत्+भोगः = तद्भोगः (వాని భోగము)

द्विट्+घोषः = द्विड्घोषः (శత్రువుయొక్క ఘోష)

तत्+रागः = तद्रागः (ఆరాగము)

वाक्+ईशः = वागीशः (బృహస్పతి)

तत्+आगमनम् = तदागमनम् (వానిరాక)

7. పదాన్తమందుండు ఏ హల్లునగాని అనునాసికము పరమైనయెడల దానికిబదులు దాని వర్గములోని అనునాసికము వైకల్పికముగ వచ్చును. **(यरोनुनासिकेऽनुनासिकोवा)**

ఉదా:—**एतत्+मुरारिः** అనుదానికి **एतन्मुरारिः** (– ఈవిష్ణువు) అనిగాని **एतद्मुरारिः** అనిగాని అగును. (౨) **पट्+मुखः**- **षण्मुखः** (ఆఱుమొగములు గలవాడు లేక షణ్ముఖుడు), **षड्मुखः** అనియును, **भवत्+महिमा=भवन्महिमा, भवद्महिमा** అనియును అగును.

పరమగు అనునాసికము ఒక ప్రత్యయము (**Termination**) మొదట నుండెనేని ఈసన్ధినిత్యము అనగా తప్పక వచ్చును.

ఉదా:—**तत्+मात्रम् =तन्मात्रम्** (అదిమాత్రము; ఆమాత్రము)

चित्+मयम् = चिन्मयम् (జ్ఞానమువలన ఏర్పడినది)

8. '**त**' వర్గాక్షరమునకు ల కారము పరమయినచో పూర్వపరములకు బదులు రెండవదాని సవర్ణము వచ్చును. **(तोर्लि)**

ఉదా:—**तत्+लक्षणम् =तल्लक्षणम्** (దానిలక్షణము)

विद्वान्+लिखति = विद्वाँल्लिखति (పండితుడు వ్రాయును)

ఇచట '**न**' కారమునకు మారుగా అనునాసిక ల కారము వచ్చును. ఈ '**ल**' కారము అనునాసికమని తెలుపుటకు

దానిపైన అర్ధచన్ద్రాకారపు గుర్తు లేక చన్ద్రబిందువు ँ పెట్టఁబడును.

9. 'ఝల్లు'లకు 'ఖర్రు'లు (Surds లేక Hard Consonants) పరమయినపుడు వానికి బదులు 'చర్రు'లు వచ్చును.

(खरि झलां चरः स्युः)

'ఝల్లు' లనఁగా మాహేశ్వరసూత్రములలో తుది వర్ణములను విడిచి 'ఝ'కారమునకును కడపటి 'ल' కారమునకును నడుమనుండు వర్ణములు.

'ఖర్రు' లనఁగా 'ख' కారము మొదలు 'स' కారము వఱకునుండు వర్ణములు.

'చర్రు' లనఁగా 'च' కారము మొదలు स కారము వఱకునుండు వర్ణములు.

ఉదా:—उद्+स्थानम् = उत्थानम् (పైకిలేచుట)

उद्+स्तम्भनम् = उत्तम्भनम् (ప్రాపు)

10. 'ఝయ్'కు అనఁగా వర్గాక్షరములలోని మొదటి నాల్గింటిలో దేనికిఁగాని 'ह' కారము పరమయినచో దానికి బదులుగా దాని పూర్వవర్ణముయొక్క వర్గములోని నాల్గవ అక్షరము వైకల్పికముగ వచ్చును. (झयोहोऽन्यतरस्याम्)

ఉదా:—वाक्+हरिः = वाग्हरिः లేక वाग्घरिः (మాటలలో సింహము)

तत्+हयः = तद्हयः లేక तद्धयः (వానిగుఱ్ఱము)

11. 'श' కారమునకు ముందు వర్గాక్షరములలో మొదటి నాల్గింటియందు ఏదిగాని ఉండి దానికి అచ్చు, అంతఃస్థము, 'హ' కారము, అనునాసికము పరమయినచో అది ('श' కారము) వైకల్పికముగ ఛ కారమగును.

(शश्छोऽटि ; शश्छोऽमि)

ఉదా:—तत्+शिवः = तच् शिवः లేక तच्छिवः (ఆశివుడు)

सत्+शास्त्रम् = सच् शास्त्रम् లేక सच्छास्त्रम् (మంచి శాస్త్రము)

एतत्+श्रुतम् = एतच् श्रुतम् లేక एतच्छ्रुतम् (ఇది వేదము)

सम्यक्+श्लाघ्यः = सम्यच् श्लाघ्यः లేక सम्यच्छ्लाघ्यः

(చక్కగా శ్లాఘింపదగినవాఁడు)

12. పదాంతమందుండు म् అను వర్ణము దానికి ఏఅచ్చు పరమయినను మార్పు చెందదు.

ఉదా:—तम् + आह्वय = तमाह्वय (వానిని పిలువుము)

अहम्+एव = अहमेव (నేనే)

13. పదాంతమందుండు म् కు హల్లు పరమగునెడల దానికి అనుస్వారము వైకల్పికముగా వచ్చును. श्, ष्, स्, ह्, र् లు పరమైనపుడు మాత్రము నిత్యము గావచ్చును.

(मोऽनुस्वारः)

ఉదా:—एनम्+सः = एनं सः (వీనిని వాఁడు)

धनम्+हरति=धनं हरति (ధనమును హరించుచున్నాఁడు)

सम्+रक्षति = संरक्षति (చక్కగా కాపాడును)

14. తక్కిన హల్లులకు ముందు తుది म् అనుస్వారముగ నైనను పరమయినహల్లుయొక్క వర్గములోని అను నాసికముగ నైనను మారును. य्, व्, ल् లు పరమైనచో వానికి బదులు అను నాసిక य्, व्, ल् లు వచ్చును. వీనిని यँ, वँ, लँ అని వ్రాయవలెను. **(वापदान्तस्य)**

ఉదా:—वयम्+कुर्मः = वयं कुर्मः లేక वयङ्कुर्मः (మేము లేక మనము చేయుచున్నాము)

त्वम्+च = त्वंच లేక त्वञ्च (నీవును)

सम्+प्राप्तिः = संप्राप्तिः లేక सम्प्राप्तिः (లెస్సగ పొందుట)

अहम्+युध्ये = अहं युध्ये లేక अहय्युँध्ये (యుద్ధము చేయుచున్నాను)

उत्तरम्+लिखसि=उत्तरं लिखसि లేక उत्तरॅल्लिखसि (ఉత్తరమును వ్రాయుచున్నావు)

हरिम्+वन्दे = हरिं वन्दे లేక हरिवँन्दे (హరినిగూర్చి లేక హరికి నమస్కరించుచున్నాను)

15. ఒకపదము చివర ङ्, ण्, न् లకుముందు హ్రస్వముగు అచ్చు ఉండి, వానికి ఏ అచ్చుగాని పరమయినయెడల ద్విత్వము వచ్చును. **(ङमो ह्रस्वादचि ङमुण्नित्यम्)**

ఉదా:—प्रत्यङ्+आत्मा = प्रत्यङ्ङात्मा (స్పష్టముగనుండు ఆత్మ)

सुगण्+ईशः = सुगण्णीशः (శ్రేష్ఠమయిన సంఘమునకు అధిపతి)

हसन्+आगतः = हसन्नागतः (నవ్వుచు వచ్చెను)

16. పదాన్తమందుండు 'न्' కు 'ఛవ్' (छ्, ठ्, थ्, च्, ट्, त्) పరమయినయెడల వానికి బదులుగ అనుస్వార విసర్గములు వచ్చును. విసర్గ च्, छ् లకుముందు श् గను, त्, थ् లకుముందు स् గను, ट्, ठ्, లకు ముందు ष् గను మారును.

ఉదా:—कस्मिन्+चित्रे = कस्मिंश्चित्रे (ఏచిత్రమునందు)

गुरून्+छात्रः = गुरूंश्छात्रः (గురువులను శిష్యుడు)

महान्+टङ्कः -- महांष्टङ्कः (గొప్పగర్వము)

कान्+तरून् = कांस्तरून् ఏ చెట్లను ?)

కాని ఈసూత్రము प्रशान् (శాంతుడు) అనుపదమునందలి 'न्' కు మాత్రము చెల్లదు.

ఉదా:—प्रशान्+तनोति = प्रशान् तनोति (శాంతుడు వ్యాపింపజేయును) (नश्छव्यप्रशान्)

17. 'చ' వర్గపదాన్తమం దున్నప్పుడుగాని ఝల్ (అంతఃస్థములు, అనునాసికములుతప్ప తక్కినహల్లులు) పరమైనప్పుడు గాని 'క' వర్గగా మారును. (चोः कुः)

ఉదా:—वाच्+युक्तिः = वाग्युक्तिः (వాక్కుతో కూడిక)

सुयुज् = सुयुक् (గట్టిప్రయత్నము చేయువాడు)

18. రేఫమునకు రేఫము (र) పరమయినయెడల మొదటిరేఫమునకు లోపము కలుగును. అనగా అది వదలివేయు

బడును—దానికిముందుండు ऋ కు తప్ప ‘ अण् ’ కు అనఁగా अ, इ, उ లకు దీర్ఘము వచ్చును.

(रोरि ; ढ्लोपे पूर्वस्य दीर्घोऽणः)

ఉదా:—पुनर् + रमते = पुनारमते (మరల ఆడుచున్నాఁడు)

हरिर् + रम्यः = हरीरम्यः (విష్ణువు అందమైనవాఁడు)

शम्भुर् + राजते = शम्भूराजते (శివుఁడు ప్రకాశించుచున్నాఁడు)

19. ఒకటేపదమునందు ऋ, ॠ, र, ष లకు తర్వాత వచ్చునట్టి న్ కు అచ్చుగాని न्, म्, य्, व् లుగాని పరమయినపుడు అది (न्) ण् అగును. వీనికిని (ऋ, ॠ, र, ष లు) न् కును నడుమ అచ్చులు, क వర్గాక్షరములు, प వర్గాక్షరములు य, व, ह, అనుస్వారము ఉన్నపుడుకూడ ఇదేమార్పు కలుగును.

ఉదా:—भर्तृ+नाम् = भर्तृणाम् (భర్తలయొక్క)

पूर् + अनम् = पूरणम् (పూర్తిచేయుట; నిందించుట)

हरि+ना = हरिणा (హరిచేత)

गुरु+नाम् = गुरूणाम् (గురువులయొక్క)

राम+इन = रामेण (రామునిచేత)

द्वेष+इन = द्वेषेण (ద్వేషముచేత)

गृह्+नाति = गृह्णाति (తీసికొనును)

కాని आर्त+नाम् = आर्तानाम् (బాధపడువారియొక్క)

अर्थ+इन = अर्थेन (ధనముచేత)

అనియే అగును.

(ऋरषाभ्यां नोणः समानपदे ; अट्कुप्वाङ्नुम्व्यवायेऽपि)

20. न् కారము ऋ, र, ष లకుతర్వాత వచ్చినను ఒక పదముచివర ఉండెనేని దానికి ण కారము రాదు.

(नेपदान्तस्य)

ఉదా:—तरुन् (చెట్లను)

21. ఒకప్రత్యయములోని स् కు అచ్చు त వర్ణాంతరము, म्, य्, व् లు పరముగా నున్నపుడు దానికిముందు अ, आ లు తప్ప మఱియే అచ్చుగాని, क्, र्, ल् లు గాని ఉండెనేని (వీనికిని स् కును నడుమ విసర్గ అనుస్వారముతో కూడిన వర్ణములు ఉన్ననుకూడ) ष् గా మారును. (इण्कोः)

ఉదా:—धेनु+सु = धेनुषु (ఆవులయందు)

दिक्+सु = दिक्षु = दिक्षु (దిక్కులయందు)

वच् + स्यति = वक्ष्यति (చెప్పుచున్నాడు)

ज्योतिस् + आ = ज्योतिषा (వెలుతురుచేత)

आर्चिः+सु = आर्चिःषु లేక आर्चिष्षु (జ్యోతులయందు)

चक्षुस् (కన్ను) ఇది ప్ర-బ-లో चक्षूंषि (కండ్లు) అగును.

हल्+सु = हल्षु (హల్లులయందు)

22. ఒకపదముచివర ఒకహల్లుకంటె ఎక్కువహల్లులు ఉన్నపుడు ముందుహల్లు తప్ప తక్కినవి వదలివేయఁబడును.

ఉదా:—कुभृत्+स् = कुभृत्स् = कुभृत् (పర్వతము)

23. పదాన్త स् కారమునకు ఒకవర్ణము పరమైనను కాకపోయినను అది విసర్గ యగును.

ఉదా:—रामस् = रामः

24. పదాన్తమందు र् కు 'ఖరు' (Hard Consonants) పరమయినను లేక పోయినను అది విసర్గమగును.

(खरवसानयोर्विसर्जनीयः)

ఉదా:—पूर् = पूः (పట్టణము)

पुनर् + पुनर् = पुनः पुनः (మరల మరల)

25. పదాన్త स् కారమునకు ముందు अ, आ లు తప్ప మఱియేఅచ్చుగాని ఉండి దానికి 'హశ్శు' (Soft Consonant) గాని అచ్చుగాని పరమయినయెడల అది र् కారముగ మారును. (ससजुषोरुः)

ఉదా:—कविस् + आगतः = कविरागतः (కవి వచ్చినాఁడు)

धेनुस् + गच्छति = धेनुर्गच्छति (ఆవు పోవుచున్నది)

26. र् కు ముందు अ కార మున్నపుడు దానికి अ కారముగాని 'హశ్శు' గాని పరమయినయెడల అది उ కారముగ మారును. ఈ उ కారము దానికి ముందున్న अ కారముతో చేరి గుణసన్ధివలన ओ కార మగును.

(अतोरोरप्लुतादप्लुते ; हशिच)

ఉదా:—शिवर् + अर्च्यः = शिव+उ+अर्च्यः = शिवो+अर्च्यः = शिवोऽर्च्यः (శివుఁడు పూజింపఁదగినవాఁడు)

ఇట పూర్వసూత్రమువలన ओ కారమునకు పరమయిన अ కారమునకు లోపము కలుగుటచే దానికి గుర్తుగా 'అవగ్రహము' - ऽ పెట్టఁబడినది. (అచ్సన్ధి చూడుము)

ఉదా:—रामर् + वन्द्यः = राम+उ+वन्द्यः = रामो वन्द्यः (రాముఁడు వంద్యుఁడు)

27. విసర్గకుముందు అ కారమును దానికిపరముగా అచ్చుగాని 'హశ్శు' గాని ఉన్నయెడల దానికి (ఆవిసర్గకు) లోపము కలుగును. ఈలోపము దానికిముందు ఆ కారమును పరముగా అ కారముతప్ప మఱియే అచ్చుగాని ఉన్నపుడు కూడ కలుగును.

ఉదా —बुधाः+आगताः=बुधा आगताः (పెద్దలు వచ్చినారు)

नराः+इमे = नरा इमे (వీరు మనుష్యులు)

जनाः+वदन्ति = जना वदन्ति (జనులు చెప్పుదురు)

नृपः+उपदिशति = नृपउपदिशति (రాజు ఉపదేశించుచున్నాఁడు)

ఇటవిసర్గలోపమువలన ఎదురైన అచ్చులకు సన్ధి రాదు.

(लोपः शाकल्यस्य)

28. విసర్గకు श्, ष्, स् లు పరమయినయెడల దానికి వైకల్పికముగ श्, ष्, स् లు వచ్చును. (वाशरि)

ఉదా:—हरिः+शेते = हरिःशेते లేక हरिश्शेते (హరి నిద్రించుచున్నాఁడు)

रामः+षष्ठः = रामःषष्ठः లేక रामष्षष्ठः (రాముఁడు ఆఱవవాఁడు)

हरिः+स्वामी = हरिःस्वामी లేక हरिस्स्वामी (హరిఅధికారి)

29. విసర్గకు 'ఖర్' పరమయినయెడల దానికి బదులు स् వచ్చును.

ఉదా:—विष्णुः+त्राता = विष्णुस्त्राता (విష్ణువు కాపాడువాఁడు)

పరమయిన 'ఖర్'తో శ్, ష్, స్ లు చేరి వచ్చినపుడు ఈ మార్పుకలుగదు.

ఉదా:—कः+क्षमः = कःक्षमः (ఎవఁడు సమర్థుఁడు ?

(शर्परे विसर्जनीयः)

30. भोः, भगोः, अघोः లేక अ, आ లు పూర్వమందుండు విసర్గకు అచ్చుగాని, 'హశ్శు' గాని పరమైనయెడల దానికి य् ఆదేశముగవచ్చును. ఈ य् అచ్చులకుముందు వైకల్పికముగను హల్లులకు ముందు నిత్యముగను లోపించును. ఈలోపమువలన ఎదురైన అచ్చులకు సన్ధిరాదు.

(भो भगो अघो अपूर्वस्य योऽशि; ओतो गार्ग्यस्य; लोपः शाकल्यस्य ; हलिसर्वेषाम्)

भोः, भगोः, अघोः అనునవి स् కారాన్తములగు నిపాతములు (Interjections)

ఉదా:—देवाः+इह = देवा इह లేక देवा यिह (దేవతలు ఇచట)

भोः+देवाः = भो देवाः (ఓదేవతలారా!)

भगोः+नमस्ते = भगो नमस्ते (ఓహో, నీకునమస్కారము)

अघोः+एहि = अघो एहि లేక अघो येहि (ఆహా, రమ్ము)

31. सः, एषः అను శబ్దములయందలి విసర్గ హల్లుకు ముందు లోపించును.

(एतत्तदोः सुलोपोऽकोरनञ्समासे हलि)

ఉదా:—एषः विष्णुः = एष विष्णुः (ఇతఁడు విష్ణువు)

सः+शम्भुः = सशम्भुः (అతఁడు శివుఁడు)

అధ్యాయము. ४.

శబ్దప్రకరణము.

సాధారణ శబ్దములు.

1. పదార్థవాచకములగు నామముల (nouns) కు పుంలిఙ్గము (Masculine Gender), స్త్రీలిఙ్గము (Feminine Gender), నపుంసకలిఙ్గము (Neuter Gender) అని మూఁడు లిఙ్గములును, ఏకవచనము (Singular Number), ద్వివచనము (Dual Number), బహువచనము (Plural Number) అని మూఁడు వచనములును కలవు.

పుంలిఙ్గమనఁగా పురుషపర్యాయముగ వాఁడఁబడునది: ఉదా:—राम, तरु (చెట్టు). స్త్రీలిఙ్గమనఁగా స్త్రీపర్యాయముగ వాఁడఁబడునది. ఉ:—गौरी (పార్వతి), पृथिवी (భూమి). నపుంసకలిఙ్గమనఁగా ప్రాణము లేనివస్తువులను చెప్పునపుడు వాఁడఁబడునది. ఉదా:—मनः (మనస్సు), पुस्तकम् (పుస్తకము). ఏకవచనము ఒకటే వస్తువును తెలుపును. ఉదా:—रामः (ఒక రాముఁడు) ద్వివచనము రెండువస్తువులను తెలుపును. ఉదా:—रामौ (ఇద్దఱు రాములు). బహువచనము పెక్కువస్తువులను తెలుపును. ఉదా:—रामाः (బహురాములు).

2. శబ్దములకు అన్తములు (Endings) వేర్వేఱుగ నుండును. అన్నియు ఒకటే అన్తము కలవిగనుండవు. కొన్ని अ కారాన్తములుగను, కొన్ని इ కారాన్తములుగను, కొన్ని

उ కారాన్తములుగను పలువిధములుగ నుండును. ఉదా:—
राम-अ కారాన్తము, हरि-इ కారాన్తము, शम्भु-उ కారాన్తము,
पितृ (తండ్రి) ऋ కారాన్తము.

3. తెనుగునందు వలెనే సంస్కృతమునందును ఎనిమిది విభక్తులు (Cases) కలవు. ఇవి ప్రథమా (Nominative) సంబోధన ప్రథమా (Vocative), ద్వితీయా (Accussative), తృతీయా (Instrumental), చతుర్థీ (Dative), పఞ్చమీ (Ablative), షష్ఠీ (Genitive), సప్తమీ (Locative) అనునవి.

4. పుం లిఙ్గ స్త్రీ లిఙ్గశబ్దములకు విభక్తు లేర్పడుటకు ప్రకృతి (మొదటి రూపము—base)కి చేర్పఁబడు ప్రత్యయము లేవియనఁగా.

	ఏ	ద్వి	బ
Nom. case ప్రథమావిభక్తి }	स् (:)	औ	अस् (अः)
Accus. case ద్వితీయావిభక్తి }	अम्	,,	,, (अः)
Instr. case తృతీయావిభక్తి }	आ	भ्याम्	भिस् (भिः)
Dative case చతుర్థీవిభక్తి }	ए	,,	भ्यस् (भ्यः)
Ablative case పఞ్చమీవిభక్తి }	अस् (अः)	,,	,, (भ्यः)

Genitive case షష్ఠీవిభక్తి	अस् (अः)	ओस् (ओः)	आम्
Locative case సప్తమీవిభక్తి	इ	,, (ओः)	सु

5. ప్రథమైకవచన ప్రత్యయము హల్లులు అన్తము నందుఁగల ప్రకృతుల (bases) చివరలోపించును. సంబోధన ప్రథమావిభక్తి సామాన్యముగ ప్రథమవలెనే ఉండును. నపుంసకశబ్దములకుకూడ పైనచెప్పిన ప్రత్యయములే సామాన్యముగ చేర్పఁబడును. మార్పులాయాచోట్ల తెలుపఁబడును.

6. పైనచెప్పిన ప్రత్యయములు అజన్త (అచ్చులు అన్తమందుఁగల) ప్రకృతులకు చేర్పఁబడినపుడు వానికనేక మార్పులు కలుగును.

అజన్తములు.

(1) अ కారాన్త పుంలిఙ్గప్రత్యయములు.

విభక్తులు	ఏ	ద్వి	బ
ప్రథమావిభక్తి	स्	औ	अस्
ద్వితీయావిభక్తి	म्	औ	आन्
తృతీయావిభక్తి	इन	भ्याम्	ऐस्
చతుర్థీవిభక్తి	य	,,	भ्यस्
పఞ్చమీవిభక్తి	अत्	,,	,,
షష్ఠీవిభక్తి	स्य	ओस्	नाम्
సప్తమీవిభక్తి	इ	,,	सु

అ కారాన్త శబ్దములకు సంబోధన ప్రథమైకవచనములో ప్రకృతిరూపమే ఉండును. తక్కిన వచనములు ప్రథమకువలెనే.

ఉదా:—(हे) गज (हे) गजौ (हे) गजाः. 'नाम्' అను ప్రత్యయమునకు ముందుండు హ్రస్వాచ్చు దీర్ఘమగును. ఉదా:—गज+नाम् = गजानाम्. తుది అ కారము ओस् కును षु కునుముందు ए అగును. ఉదా:—गज+ओस् = गजे+ओस् = गजयोः (సం. సూ. చూ.) गज+षु = गजे+षु = गजेषु.

అ కారాన్త పుంలిఙ్గ राम (రాముఁడు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	रामः	रामौ	रामाः
సం. ప్ర.	(हे) राम	(हे) ,,	(हे) ,,
ద్వి.	रामम्	रामौ	रामान्
తృ.	रामेण	रामाभ्याम्	रामैः
చ.	रामाय	,,	रामेभ्यः
పం.	रामात्	,,	,,
ష.	रामस्य	रामयोः	रामाणाम्
స.	रामे	,,	रामेषु

ఇట పదాన్త स् కారము విసర్గయగును.

राम+स् = रामस् = रामः ; राम + औ = रामौ. राम+आस्=रामाः. राम+आन् = रामान्. राम+इन = रामेन (గుణసన్ధి) न కారము ण కారమగుటచేత (సం. సూ. చూ.) रामेण అగును.

राम+ऐस् = रामैः (వృద్ధిసన్ధి) य, भ्याम् లకుముందు अ కారము దీర్ఘముగను, भ्यस् కుముందు ए గనుమారును. ఇట్లు रामाय, रामाभ्याम्, रामेभ्यः అగును.

राम + अत् = रामात्

राम+ओस् = रामयोः } ముందుచెప్పిన गजयोः,
राम+नाम् = रामानाम् } गजानाम् వలెనేకాని न కారమునకు ण కారమువచ్చుటచేత (సం. సూ. చూ.) रामाणाम् అగును.

राम+इ = रामे (గుణసన్ధి)

रामे+सु = रामे+षु = रामेषु (गजेषु వలెనే)

2. आ కారాన్త స్త్రీలిఙ్గ ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	లేదు	ई	अस्
ద్వి.	आम्	ई	अस्
తృ.	आ	भ्याम्	भिस्
చ.	ए	भ्याम्	भ्यस्
పం.	अस्	भ्याम्	भ्यस्
ష.	अस्	ओस्	नाम्
స.	आम्	,,	सु

సంబోధన ప్రథమైకవచనములో శబ్దము తుదనుండు आ, ए అగును. తక్కిన వచనములు ప్రథమవలెనే.

ఆ కారాన్తస్త్రీలిఙ్గ रमा (లక్ష్మి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	रमा	रमे	रमाः
సం. ప్ర.	(हे)रमे	(हे) रमे	हे (रमाः)
ద్వి.	रमाम्	रमे	रमाः
తృ.	रमया	रमाभ्याम्	रमाभिः
చ.	रमायै	,,	रमाभ्यः
పం.	रमायाः	,,	,,
ష.	,,	रमयोः	रमाणाम्
స.	रमायाम्	,,	रमासु

శబ్దాన్తమందుండు ఆ తృతీయైకవచనములో ए గ మారును. చతుర్థి మొదలగు తక్కిన విభక్తుల యేకవచనములందు ప్రత్యయములకు ముందు या అను అగమము వచ్చును. ఇట్లు తృతీయలో रमा + आ = रमे + आ లేక रमया.

చతుర్థి. रमा + या + ए = रमायै

పఞ్చమి. रमा + या + अस् = रमायाः

షష్ఠి. रमा + या + अस् = रमायाः

సప్తమి. रमा + या + आम् = रमायाम्

షష్ఠీ సప్తమీ ద్వివచనములందు తుది आ కారము ప్రత్యయములకు ముందు ए అగును. रमा + ओस् = रमे + ओस् లేక रमयोः

(3) अ కారాన్తనపుంసకలిఙ్గ ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్రథమా.	म्	ई	आनि
ద్వితీయా.	म्	ई	आनि

ఇవి తప్ప తక్కిన విభక్తి ప్రత్యయములన్నియు పుంలింఙ్గమునకువలెనే ఉండును. సంబోధన ప్రథమైకవచనములో మాత్రము अ కారాన్త పుంలిఙ్గశబ్దములకు వలెనే ప్రకృతి రూపము ఉండును. మిగిలినవచనములు ప్రథమలోవలెనే.

अ కారాన్త నపుంసకలిఙ్గ ज्ञान (తెలివి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	ज्ञानम्	ज्ञाने	ज्ञानानि
సం. ప్ర.	(हे) ज्ञान	(हे) ज्ञाने	(हे) ज्ञानानि
ద్వి.	ज्ञानम्	ज्ञाने	ज्ञानानि

ज्ञान + इ = ज्ञाने (గుణసన్ధి) ज्ञान + आनि = ज्ञानानि (సవర్ణదీర్ఘసన్ధి)

తక్కినవిభక్తులు राम శబ్దమునకువలెనే ఏర్పడును. తృతీయలోను షష్ఠిలోను न् కారము ण् కారము కాదు. కాబట్టి ज्ञानेन, ज्ञानानाम् అని వచ్చును.

(4) इ కారాన్తపుంలిఙ్గ ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	स्	—	अस्
ద్వి.	म्	—	न्
తృ.	ना	भ्याम्	भिस्
చ.	ए	भ्याम्	भ्यस्
పం.	अस्	,,	,,
ష.	,,	ओस्	नाम्
స	औ	,,	सु

(క) సంబోధన ప్రథమైక వచనమునందు इ కారము ए కారమగును. ఉదా.—(हे) हरे.

(ఖ) ప్రథమా, సం. ప్ర., ద్వితీయా విభక్తులందుండు इ కారమునకు బహువచన अस् కు ముందు గుణమును, ద్వివచనమందు బహువచన न् కు ముందు దీర్ఘమును వచ్చును.

ఉదా:—गिरि (ద్వివచనము) गिरि + अस् = गिरे + अस्
లేక गिरयः (సన్ధిచూ)

गिरीन् (ద్వితీయాబహువచనము)

(గ) పుంలిఙ్గశబ్దముల తుదనుండు इ కారమునకు చతుర్థీ, పఞ్చమీ, షష్ఠ్యేకవచన ప్రత్యయములకు ముందుగుణము వచ్చును.

(ఘ) పఞ్చమీ షష్ఠ్యేకవచనములందు अस् లోని अ కారము లోపించును.

(ఙ) సప్తమ్యేకవచనమునందు औ కు ముందు శబ్దము చివరనుండు इ కారమునకు లోపము కలుగును.

इ కారాన్తపుంలిఙ్గ गिरि (కొండ) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	गिरिः	गिरी	गिरयः
సం. ప్ర.	(हे) गिरे	(हे) गिरी	(हे) गिरयः
ద్వి.	गिरिम्	गिरी	गिरीन्
తృ.	गिरिणा	गिरिभ्याम्	गिरिभिः
చ.	गिरये	,,	गिरिभ्यः
పం.	गिरेः	,,	,,
ష.	,,	गिर्योः	गिरीणाम्
స.	गिरौ	,,	गिरिषु

ప్ర. 1. गिरि + अस् = गिरे + अस् లేక गिरयः (సన్ధి-పైన ‘क’ సూ. చూ.)

తృ. 2. गिरि + ना = गिरिणा (సన్ధి)

చ. 3. गिरि + ए = गिरे + ए లేక गिरये (పైన ‘ग’ సూ. చూ.)

పం. 4. गिरि + अस् = गिरे + अस् లేక गिरेः (పైన 'ग, 'घ' సూ. చూ.)

ష. 5. गिरि + ओस् = गिर्योः (సన్ధి)

,, 6. गिरि + नाम् = गिरीणाम् (नाम् అను ప్రత్యయమునకు ముందుండు హ్రస్వాచ్చుదీర్ఘమగును)

స. 7. गिरि + औ = गिरौ (పైన 'ङ' సూ. చూ.)

,, 8. गिरि + सु = गिरिषु—

5. इ కారాన్తస్త్రీలిఙ్గ ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	स्	—	अस्
ద్వి.	म्	औ	स्
తృ.	आ	भ्याम्	भिस्
చ.	ए	,,	भ्यस्
పం.	अस्	,,	,,
ష.	,,	ओस्	नाम्
స.	औ	,,	सु

(1) ద్వితీయా బహువచనములో स् కుముందుశబ్దము తుదనుండు అచ్చుదీర్ఘమగును కడపటినాలుగు విభక్తుల ఏకవచనములందు వీనికి వైకల్పికరూపములు వచ్చును. సంబోధన ప్రథమలో శబ్దము తుదనుండు इ కారము ए అగును.

इ కారాన్త స్త్రీలిఙ్గ मति (బుద్ధి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	मतिः	मती:	मतयः
సం. ప్ర.	(हे)मते	(हे) मती	(हे) मतयः
ద్వి.	मतिम्	मती	मती:
తృ.	मत्या	मतिभ्याम्	मतिभिः
చ.	मतये } मत्यै	,,	मतिभ्यः
పం.	मतेः } मत्याः	,,	मतिभ्यः
ష.	,,	मत्योः	मतीनाम्
స.	मतौ } मत्याम्	,,	मतिषु

6. ई కారాన్త స్త్రీలిఙ్గ ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	—	औ	अस्
ద్వి.	म्	औ	इस्
తృ.	आ	भ्याम्	भिस्
చ.	ए	,,	भ्यस्
పం.	अस्	,,	,,
ష.	,,	ओस्	नाम्
స.	आम्	,,	सु

(1) సంబోధనప్రథమలో ఏకవచనమునందు సామాన్యముగా ఈ కారము హ్రస్వమగును. తక్కిన వచనములు ప్రథమకువలెనే—श्री, धी శబ్దములు చూడు.

(2) చతుర్థి మొదలు తక్కినవిభక్తులయందు ఏకవచన ప్రత్యయములకుముందు आ అను ఆగమమువచ్చును.

(3) సప్తమీ బహువచములో सु అనునది षु అగును.

ఈ కారాన్తస్త్రీలిఙ్గ गौरी (పార్వతి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	गौरी	गौर्यौ	गौर्यः
సం. ప్ర.	(हे) गौरि	(हे) गौर्यौ	(हे) गौर्यः
ద్వి.	गौरीम्	गौर्यौ	गौरीः
తృ.	गौर्या	गौरीभ्याम्	गौरीभिः
చ.	गौर्यै	,,	गौरीभ्यः
పం.	गौर्याः	,,	,,
ష.	,,	गौर्योः	गौरीणाम्
స.	गौर्याम्	,,	गौरीषु

చ. गौरी + आ + ए = गौर्यै

పం, ష. गौरी + आ + अस् = गौर्याः

స. गौरी + आ + आम् = गौर्याम्

गौरी + सु = गौरीषु

7. इ కారాన్తనపుంసకలిఙ్గప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	—	ई	इ
ద్వి.	—	ई	इ
తృ.	आ	भ्याम्	भिस्
చ.	ए	,,	भ्यस्
పం.	अस्	,,	,,
ష.	,,	ओस्	नाम्
స.	इ	,,	सु

(1) సం. ప్ర. లోఁశబ్దముతుదనుండు इ కారము ए కారముగ కూడమారును.

(2) అచ్చు మొదటనుండు ప్రత్యయములకు ముందు न् చేర్పఁబడును.

(3) ప్రథమా ద్వితీయా బహువచనములకు ముందు इ కారము దీర్ఘమగును.

(4) इ కారాన్తశబ్దములు కొన్ని పుంలిఙ్గమునందును, నపుంసక లిఙ్గమునందునుకూడ ఒకటే అర్థమునందు వచ్చును- వీనిని "భాషితపుంస్కములు" అందురు. తక్కిన వానిని "అభాషితపుంస్కములు" అందురు. शुचि శబ్దము భాషితపుంస్కము, वारि శబ్దము కాదు. పుంలిఙ్గమునందు शुचिः, शुची, शुचयः అనియును, నపుంసకలిఙ్గమునందు शुचि, शुचिनी, शुचीनि అనియును ఉండును.

ఇకారాన్త నపుంసకలిఙ్గ वारि (నీళ్లు) శబ్దము.

(అభాషితపుంస్కము)

	ఏ	ద్వి	బ
ప్ర.	वारि	वारिणी	वारीणि
సం. ప్ర.	(हे) वारे / (हे) वारि	(हे) ,,	(हे) ,,
ద్వి.	वारि	वारिणी	वारीणि
తృ.	वारिणा	वारिभ्याम्	वारिभिः
చ.	वारिणे	,,	वारिभ्यः
పం.	वारिणः	,,	,,
ష.	,,	वारिणोः	वारीणाम्
స.	वारिणि	,,	वारिषु

ఇకారాన్తనపుంసకలిఙ్గ शुचि శబ్దము (శుద్ధమైనది)

	ఏ	ద్వి	బ
ప్ర.	शुचि	शुचिनी	शुचीनि
సం. ప్ర.	(हे) शुचे / (हे) शुचि	(हे) ,,	(हे) ,,
ద్వి.	शुचि	शुचिनी	शुचीनि
తృ.	शुचिना	शुचिभ्याम्	शुचिभिः
చ.	शुचिने / शुचये	,,	शुचिभ्यः

పం.	शुचिनः शुचेः	शुचिभ्याम्	शुचिभ्यः
ష.	शुचिनः शुचेः	शुचिनोः शुच्योः	शुचीनाम्
స.	शुचिनि शुचौ	शुचिनोः शुच्योः	शुचिषु

ఉకారాన్తశబ్దములు.

(1) వీని విభక్తులలో इకారాన్త శబ్దములయందలి इ ई ए य् లకు బదులు క్రమముగా उ ऊ ओ व् లువచ్చును.

(2) పుంలిఙ్గ శబ్దముల చివరనుండు ఉకారమునకు చతుర్థీ, పఞ్చమీ, షష్ఠ్యేకవచనములందు గుణమువచ్చును. కావున विष्णवे, विष्णोः అని యేర్పడును.

(3) మూఁడు లిఙ్గములయందును వీని విభక్తులుకూడ इకారాన్తముల విభక్తులవలెనే యేర్పడును కాని చతుర్థీ, పఞ్చమీ, షష్ఠీ, సప్తమ్యేకవచనములందును, నపుంసకలిఙ్గషష్ఠీ, సప్తమీ ద్వివచనములందును వీనికి ఆయావిభక్తుల పుంలిఙ్గ రూపములు కూడవచ్చును.

ఉకారాన్త పుంలిఙ్గ विष्णु (విష్ణువు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	विष्णुः	विष्णू	विष्णवः
సం. ప్ర.	(हे) विष्णो	(हे) विष्णू	(हे) विष्णवः
ద్వి.	विष्णुम्	विष्णू	विष्णून्

తృ.	विष्णुना	विष्णुभ्याम्	विष्णुभिः
చ.	विष्णवे	,,	विष्णुभ्यः
పం.	विष्णोः	,,	विष्णुभ्यः
ష.	,,	विष्ण्वोः	विष्णूनाम्
స.	विष्णौ	,,	विष्णुषु

ఉకారాన్తస్త్రీలిఙ్గ तनु (దేహము) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	तनुः	तनू	तनवः
సం. ప్ర.	(हे) तनो	(हे) तनू	(हे) तनवः
ద్వి.	तनुम्	तनू	तनूः
తృ.	तन्वा	तनुभ्याम्	तनुभिः
చ.	तन्वै / तनवे	,,	तनुभ्यः
పం.	तन्वाः / तनोः	,,	,,
ష.	तन्वाः / तनोः	तन्वोः	तनूनाम्
స.	तन्वाम् / तनौ	तन्वोः	तनुषु

(1) దీనికి తృతీయైకవచనప్రత్యయము आ ద్వితీయా బహువచన ప్రత్యయమగు स् కు ముందు తుది అచ్చుదీర్ఘ మగును. तनु + आ = तन्वा, तनु + स् = तनूः— కడపటి

నాలుగు విభక్తులయందు ఏకవచనములో तन्वै, तन्वाः, तन्वाम् అనురూపములు వైకల్పికముగా వచ్చును.

(2) నపుంసక ఉకారాన్తశబ్దముల విభక్తులు ఏర్పడుటకుకూడ పుంలిఙ్గశబ్దములకు చెప్పినపద్ధతి యే పనికివచ్చును.

ఉకారాన్త నపుంసకలిఙ్గ मधु (తేనె) శబ్దము.

(అభాషితపుంస్కము)

	ఏ	ద్వి	బ
ప్ర.	मधु	मधुनी	मधूनि
